
నారాయణరావుపేట: గుర్రాలగొంది నుంచి ప్రజా ఆశీర్వాద సభకు వెళ్తున్న ప్రజలు


నారాయణరావుపేట: నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


సిద్దిపేట టౌన్: బైక్ ర్యాలీగా తరలివెళ్తున్న గులాబీ శ్రేణులు

# అన్నిదారులు ఆశీర్వాద సభకే..

**సిద్దిపేటలో మంగళవారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండల కేంద్రాల నుంచి మహిళలు, యువకులు, ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లారు. యువత, విద్యార్థులు బైక్ ర్యాలీగా సభాస్థలికి బయలుదేరగా మహిళలు బతుకమ్మలు, బోనాలతో కదిలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు ఓటేసి మంత్రి హరీశ్‌రావును లక్షా 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.**

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 17*


సిద్దిపేటరూరల్: రాఘవాపూర్ నుంచి తరలివెళ్తున్న కార్యకర్తలు


చిన్నకోడూరు: ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నేతలు, ప్రజలు


సిద్దిపేట టౌన్: డీసీఎంలో తరలివెళ్తున్న గులాబీ శ్రేణులు


సిద్దిపేటరూరల్: సీతారాంపల్లి నుంచి తరలివెళ్తున్న గ్రామస్తులు


సిద్దిపేట టౌన్: ఐదో వార్డు నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు, అభిమానులు


సిద్దిపేట టౌన్: ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నేతలు


చిన్నకోడూరు: విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

# కార్పొరేట్‌ను తలదన్నేలా..

- చింతమడకలో బీసీ వెల్ఫేర్(గర్ల్స్) రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం
- రూ.10 కోట్లతో ఆధునిక హంగులతో భవనం
- తీరనున్న విద్యార్థుల కష్టాలు


ఆధునిక హంగులతో నిర్మించిన బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ భవనం

సిద్దిపేటరూరల్, అక్టోబర్ 17: వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నది. సిద్దిపేట రూరల్ మండలం చింతమడకలో ఇటీవల రూ.10 కోట్లతో నిర్మించిన అధునాతన కార్పొరేట్ స్కూల్‌ను తలదన్నేలా బీసీ వెల్ఫేర్(గర్ల్స్) రెసిడెన్షియల్ స్కూల్ త్వరలో అందుబాటులోకి రానుంది. కిచెన్‌షెడ్, స్కూల్ బిల్డింగ్ పూర్తయింది. వసతి గృహ నిర్మాణం పూర్తికాగానే విద్యా బోధన చేపట్టేందుకు విద్యాశాఖ కసరత్తు మొదలుపెట్టింది. నాడు-నేడులో భాగంగా చేపట్టిన పాఠశాలల పునర్నిర్మాణ పనులు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో టాయిలెట్లు, కిచెన్ షెడ్ల నిర్మాణం, పాఠశాల ఆవరణ సరికొత్తగా ఉండేలా టైల్స్ వేసి అందంగా ముస్తాబు చేశారు. ప్రతి పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికభారం తప్పింది. వేలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో ప్రవేశాల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నాయకత్వంలో సాంత్వన చేకూరింది. ఇప్పటివరకు పొన్నాల పరిధిలోని అద్దె భవనంలో కొనసాగుతున్న పాఠశాలను త్వరలో ఇక్కడికి తరలించనున్నారు. అధునాతనంగా నిర్మించిన చింతమడక గురుకులంలో ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యా బోధన జరుగుతున్నది. ఒక్కో క్లాస్‌కు 80 మంది విద్యార్థులు కాగా మొత్తం 600 మంది చదువుకునేందుకు అవకాశం ఉంది. వచ్చే ఏడాది నుంచి తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## నాణ్యమైన భోజనం.. ఉత్తమ బోధన


విశాలంగా నిర్మించిన బీసీ వెల్ఫేర్ భవనం కిచెన్ షెడ్

తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక వెనుకబడిన తరగతుల సంక్షేమానికి అనేక బోధనాలయాలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతున్న సిద్దిపేటలో ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు చొరవతో ప్రారంభంలో పొన్నాల సమీపంలోని చిన్నపాటి భవనంలో కొనసాగిన గురుకుల విద్యాలయం వచ్చే ఏడాదినాటికి చింతమడక గ్రామశివారులో నిర్మించిన అధునాతన భవనంలోకి మారనుంది. ఇన్నాళ్లు ఇరుకు గదుల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న విద్యార్థుల కష్టాలు ఇక తీరనున్నాయి. గురుకులం విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ ప్రతిభచూపుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో దేవీ నవరాత్రోత్సవాలు


పూజలు అందుకుంటున్న దుర్గామాత

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 17: దేవీ శరన్నవరాత్సోవాలు జిల్లా కేంద్రం సిద్దిపేటలో వైభవంగా జరుగుతున్నాయి. పటేల్‌పూర పార్వతీ దేవి ఆలయంలో, అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి ఆలయంలో, సంతోషిమాత ఆలయంలో, పలు చేసిన ఏర్పాటు చేసిన మండపాల వద్ద అమ్మవారు ఘనమైన పూజలు అందుకున్నారు. భక్తులకు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.